క్లుప్తంగా

మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు

తూనికలు కొలతల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌రావు



తనిఖీ చేస్తున్న ఇన్‌స్పెక్టర్ అశోక్ రావు

కేశంపేట: వ్యాపారులు కొలతల్లో మోసాలకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని తూనికలు కొలతలు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ రావు అన్నారు. మండల కేంద్రంలో బుధవారం వివిధ షాపుల్లో తూనికలు, కొలతలు శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. 6షాపుల్లో చేపట్టిన తనిఖీలో తేడాలు ఉండటంతో వారిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఎంఆర్‌పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

సొసైటీ అభివృద్ధికి కృషి చేయండి

పీఏసీఎస్ చైర్మన్ గంగ్ర జగదీశ్వర్‌గౌడ్

కేశంపేట: రైతులు సొసైటీ అభివృద్ధికి సహకరించాలని పీఏసీఎస్ చైర్మన్ గంగ్ర జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో బుధవారం మహాజనసభను నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సంఘం రైతుల అభ్యున్నతి కృషి చేస్తుందని అన్నారు. గ్రామాల్లోని రైతులు సొసైటీ కేంద్రాల్లోనే ఎరువులను కొనుగోలు చేయాలని ఆయన సూచించారు. అలాగే తాము పండించిన పంటలను సొసైటీ ఏర్పాటు చేసిన కొనుగోళ్ల కేంద్రాల్లోనే విక్రయించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈఓ అనిల్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అంజిరెడ్డి, డైరెక్టర్లు మఠం చంద్రశేఖర్, కిష్టు నాయక్, బాలకృష్ణయాదవ్, మధుసూదన్‌గౌడ్ కృష్ణయ్య, కొత్తపేట సర్పంచ్ నవీన్‌కుమార్, మల్లేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు తప్పనిసరి

బీజేపీ పట్టణ అధ్యక్షుడు నాగరాజుచారి



హెల్మెట్లు పంపిణీ చేస్తున్న నాగరాజుచారి

కొత్తూరు: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరి హెల్మెట్లు ధరించాలని కొత్తూరు పట్టణ అధ్యక్షుడు నాగరాజుచారి పేర్కొన్నారు. పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి సహకారంతో ఆయన పట్టణంలో బుధవారం పలువురు నాయకులతో కలిసి హెల్మెట్లను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చాలా వరకు ప్రమాదాలకు కారణం హెల్మెట్లు ధరించకపోవడం వల్లే వాహనదారులు మృత్యువాత పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రతీ వాహనదారుడు హెల్మెట్లు ధరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అమడపురం నర్సింహ్మగౌడ్, రణధీర్‌గౌడ్, శ్రీశైలం, మల్లేష్, ప్రవీణ్‌కుమార్, నవీన్‌కుమార్, ప్రమోద్, చింటు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన




వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఆదిలక్ష్మి

కొందుర్గు: వేనిషియా కంటి ఆసుపత్రి షాద్‌నగర్ వారి ఆధ్వర్యంలో బుధవారం కొందుర్గు మండల కేంద్రంలో నిర్వహించిన ఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన వచ్చింది. ఈ శిబిరాన్ని సర్పంచ్ ఆదిలక్ష్మి రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ స్వాతి 59 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కావలి యాదయ్య, లక్ష్మీనారాయణ, మని తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల డిమాండ్లను పరిష్కరించండి


పీసీసీ ప్రధానకార్యదర్శి వీర్లపల్లిశంకర్



షాద్‌నగర్‌రూరల్: అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పీసీసీ ప్రధానకార్యదర్శి వీర్లపల్లిశంకర్ డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ సిబ్బంది చేపట్టిన సమ్మెలో భాగంగా బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో వంటావార్పు చేపట్టారు. ఈ కార్యక్రమానికి పీసీసీ ప్రధానకార్యదర్శి వీర్లపల్లిశంకర్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలోని సబ్బండ వర్గాలకు ద్రోహం చేస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని అన్నారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజు, శ్రీను నాయక్, మహ్మద్‌అలీఖాన్‌బాబర్, రఘు, రాయికల్ కుమ్మరిశ్రీనివాస్, పాల్గొన్నారు.

మధురం.. సీతాఫలం

- పుష్కలంగా పోషకాలు
- విరివిగా కొనుగోలు చేస్తున్న జనం



అమ్మకానికి సిద్ధంగా ఉన్న సీతాఫలాలు

మొయినాబాద్‌రూరల్: పేదోడి ఆపిల్‌గా పేరుగాంచిన 'మధురమైన' ఫలం సీతాఫలం. నోరూరించే ఈ ఫలాన్ని ఎవరు కాదంటారు. ఈ చెట్లు ఊరురా కనిపిస్తాయి. గ్రామ శివారులోని పంట పొలాల్లో, గుట్టల్లో, చెరువు పక్కన విరివిగా పెరుగుతాయి. సీజన్ వచ్చిందంటే చాలు నిండుగా పూతపూసి చెట్ల నిండా కనిపిస్తాయి. కనువిందు చేస్తాయి. నిరుపేద కుటుంబాల జీవితాలకు ఇవి ఎక్కువగా జీవనాధారమని చెప్పొచ్చు. ఇందులో అత్యధిక పోషకవిలువలు, మరెన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. ఈ చెట్లకు ఎలాంటి తెగుళ్లు సోకవు. ఏ పురుగు వీటికి పట్టదు. ఈ పంటకు పురుగు మందులు వేయాల్సిన అవసరమే లేదు. సంవత్సరం మొత్తం ఆరోగ్యంగా ఉంటూ నిండుగా పూతపూసి తియ్యని పండ్లను ఇస్తాయి. 5–6 సంవత్సరాల క్రితం వర్షాభావ పరిస్థితుల కారణంగా సీతాఫలాలు అంతంతగా కాయడంతో మార్కెట్‌లో కనిపించలేదు. ప్రస్తుతం నెర్రలు ఇప్పి నోరు ఊరించే విధంగా కనిపిస్తుండడంతో ప్రజలను ఆకర్షిస్తున్నాయి. ఈ చెట్లు పొలిమేరలో కనిపిస్తాయి. గ్రామ శివారులో, పొలిమేరల్లో, కొండల్లో, గుటల్లో చేనుల్లో విరివిగా పెరుగుతాయి. పేదలకు జీవాధారంగా నిలుస్తుందంటే ఆశ్చర్యం వేయక తప్పదు. ఇవి సీజనల్ పండ్లుగా పేరు గాంచింది. వీటిని చూస్తే ఏ సీజన్‌లో ఆ పండ్లు తింటే ఆరోగ్యానికి మంచిదని పెద్దలు చెప్పిన మాట గుర్తుకు రాక మానదు. ప్రస్తుతం వినాయక చవితి వచ్చిందంటే చాలు మార్కెట్‌లోకి తియ్యటి వాసనతో గుమగుమలాడుతూ అవి దర్శనమిస్తాయి. రంగారెడ్డి జిల్లాలో ఏ ప్రాంతంలో చూసినా ఈ సీతాఫల పండ్లు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. కొందరు జీవనోపాధిగా కూలీలు కోసుకొచ్చి జాతీయ రహదారుల పక్కన పెట్టుకొని ఈ పండ్లను విక్రయిస్తున్నారు.



హిమాయత్‌నగర్‌లో రోడ్డు పక్కనే విక్రయం

రసాయన మందులు అవసరం లేదు..

ప్రతీ గ్రామంతో పాటు పట్టణాలు, ఆయా మండల కేంద్రాల్లో ఈ పండ్లు అందుబాటులోకి వచ్చాయి. ఇతర రకాల పండ్లకు త్వరగా మాగేందుకు కొన్ని రసాయన మందులు వాడుతుంటారు. కానీ సీతాఫలాలకు ఎలాంటి మందులు, రసాయనాలు అవసరం లేదు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అటవీ ప్రాంతాలతో పాటు గ్రామాల్లోని గుట్టల ప్రాంతాల నుంచి తెచ్చి రహదారులకు ఇరువైపుల, బస్టాప్‌ల వద్ద, హైదరాబాద్–బీజాపూర్ రహదారి వద్ద ఉంచి విక్రయాలను సాగిస్తున్నారు. సైజును బట్టి ఒక్కో పండు ధర రూ.10–30 అమ్ముతున్నారు. ఒక్కో బుట్టలో 20 పండ్లు ఉంటే దానిని రూ.200లకు విక్రయిస్తున్నారు.

పోషకాలు అధికం..



సీతాఫలంలో పోషకాలు అధికంగా ఉంటాయి. పండ్లు కూడా తియ్యగా ఉండడంతో ప్రతీ ఒక్కరు ఈ పండును అమితంగా ఇష్టపడతారు. మాంసకృత్తులు, క్యాల్షియం, పీచ్, కనిజలవణాలు, విటమిన్‌లు వంటివి విరివిగా ఉంటాయి. శరీరానికి శక్తినిచ్చే కొవ్వు పుష్పలంగా ఉంటుంది. ఇందులో లభించే మ్యాగ్నిషియం శరీరం పనితీరును మెరుగుపరిచి గుండె జబ్బుల నుంచి కాపాడుతుంది. సీజన్లో వచ్చే ఈ పండ్లను ప్రతీ ఒక్కరు ఖచ్చితంగా తీసుకోవాలి.

– సతీశ్‌కుమార్ తెలంగాణ ఆర్‌ఎంపి డాక్టర్ల ఉపాధ్యక్షుడు

మైనార్టీల సంక్షేమానికి కృషి

జెడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి



పనులకు శంకుస్థాపన చేస్తున్న హాబేద్

షాబాద్: రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందని జెడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం షాబాద్ మండల పరిధిలోని నాగర్‌గూడలో దర్గా మరమ్మతులకు, ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ముస్లింల అభ్యున్నతికి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని చెప్పారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని, ముస్లిం సంక్షేమానికి సీఎం కేసీఆర్ పాటు పడుతున్నారన్నారు. మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో హాబేద్, జహంగీర్‌సాబ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండ శ్రీకాంత్‌గౌడ్, సర్పంచ్‌లు ఈదుల కృష్ణగౌడ్, పెంటయ్య, ఎంపీటీసీ సునిత రామస్వామి, ఉపసర్పంచ్ శ్రీను, సహకార సంఘం మాజీ చైర్మన్లు ఈదుల నర్సింహులుగౌడ్, బండ మహేందర్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ జోగు వెంకటయ్య, మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆయూబ్, వడ్డె కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నేటి తరానికి కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తి

బీఎస్పీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు

చేవెళ్ల: దేశ స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు, బడుగు బలహీన వర్గాల, సంక్షేమానికి పాటుపడిన మహనీయుడు కొండా లక్ష్మణ్‌బాపూజీ అని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయార్య అన్నారు. చేవెళ్ల మండలకేంద్రంలో బుధవారం నియోజకవర్గం అధ్యక్షుడు జి. చందు ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ భావితరానికి స్ఫూర్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జామ చంద్రం, ప్రభాకర్, కుమార్, సుధాకర్, వెంకటేష్, కాశీ విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న బీఎస్పీ నాయకులు

వేలంలో లడ్డూ కైవసం



లడ్డూను కైవసం చేసుకున్న శ్రీనివాసులు

షాద్‌నగర్: పట్టణంలోని సాయిబాబా నగర్ కాలనీలో ప్రతిష్ఠించిన గణనాథుని నిమజ్జనోత్సవ సందర్భంగా లడ్డూ వేలం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య, ఆరోగ్యశాఖలో పని చేస్తున్న శ్రీనివాసులు రూ.61వేలకు కైవసం చేసుకున్నారు. కౌన్సిలర్ లతా శ్రీ,శ్రీశైలంగౌడ్ లడ్డూను శ్రీనివాసులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ అధ్యక్షుడు క్రాంతికుమార్, శివ, కరుణాకర్, పురుషోత్తంరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మాధవరెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, ఆంజనేయులు, డాక్టర్ వెంకన్నబాబు, న్యాయవాది చంద్రయ్య, అమర్‌నాథ్‌రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మొయినాబాద్‌రూరల్‌లో..

మొయినాబాద్‌రూరల్: నక్కలపల్లిలో లడ్డూ వేలం జోరుగా కొనసాగింది. బుధవారం వినాయక నిమజ్జనం సందర్భంగా హనుమాన్ దేవాలయంలో ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డూను వేలం వేయగా బోడంపట్ల జంగారెడ్డి, జొన్నాడ సుదర్శన్‌రెడ్డి, రంజిత్‌రెడ్డిలు సిండికేట్‌గా రూ.1.85 లక్షలకు దక్కించుకున్నారు. అనంతరం సర్పంచ్ స్వప్నఅంజయ్యగౌడ్, గ్రామస్తులతో కలిసి వారిని సన్మానించి లడ్డూను అందజేశారు. మాజీ ఉపసర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి, యాదయ్యగౌడ్, భానుగౌడ్, మల్లేష్ పాల్గొన్నారు.

పూజలందుకుంటున్న గణనాథులు



షాబాద్‌లో.. మొయినాబాద్‌రూరల్‌లో.. కొత్తూరులో..

నవరాత్రుల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణనాథులకు భక్తులు ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలోని పలు కాలనీల్లో ఏర్పాటు చేసుకున్న మండపాల వద్ద గణపతికి ఘనంగా పూజలు చేస్తున్నారు. చివరిరోజు సమీపిస్తుండడంతో ఆయా మండపాల వద్ద భక్తులకు అన్నదానం నిర్వహించారు. కొందరు నిర్వాహకులు గణేశ్ మండపాల వద్ద నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు చూపరులను అలరించాయి.

గురువును మించిన దైవం లేదు

- ఎంపీపీ విజయలక్ష్మి
- ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



సన్మానించిన విజయలక్ష్మి, శైలజ, ఎంఈఓ అక్బర్

చేవెళ్ల: గురువును మించిన దైవ్యం లేదని ఎంపీపీ ఎం విజయలక్ష్మి, సర్పంచ్ బి. శైలజ అన్నారు. చేవెళ్ల మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం సమావేశ మందిరంలో బుధవారం జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని 16 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మితమవుతుందన్నారు. ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాలని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలే ఎక్కువగా ఉంటారని చెప్పారు. వారికి నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ అక్బర్, రెసిడెన్సి టీచర్స్ అధ్యక్షుడు మహ్మద్‌ఖాజాపాషా, ఉపాధ్యాయ సంఘం నాయకులు అక్బర్, గనస్టేక్, లాలయ్య, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, యాదగిరి, మునీర్‌పాషా, శివానందం, దయానందం, సత్తయ్య, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

కొందుర్గులో..



సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

కొందుర్గు: కొందుర్గు బాలికల పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉషశ్రీ ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆమెను పాఠశాలలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులని అన్నారు. ఎంఈఓ కిష్టా రెడ్డి, నాయకులు శ్రీనివాసు గుప్తా, సుధాకర్ గౌడ్ పాల్గొన్నారు.

హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడుదాం

మాదాసి కురువ సంఘం జాతీయ అధ్యక్షుడు రంగన్న

షాద్‌నగర్: హక్కుల సాధనకు ఐక్యంగా పోరాటం చేయాలని మాదాసి కురువ సంఘం జాతీయ అధ్యక్షుడు రంగన్న అన్నారు. తమ డిమాండ్ల సాధనకు అక్టోబర్ 4న నిర్వహించ తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రంగన్న మాట్లాడారు. ఎస్సీ కులాలకు జరుగుతున్న అన్యాయంపై ప్రతీ ఒక్కరు పోరాడాలన్నారు. హక్కుల సాధన కోసం పోరాడేందుకు నిర్వహించనున్న మాదాసి, మాదారి కురువ సంఘం ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం తాలుక అధ్యక్షుడు సింధం విఠలయ్య, స్వరూప, రాములు, నారా కొండయ్య, భీరయ్య, బాలరాజు, శివరాములు, బండ వెంకటేష్, కోరె రాజు, బండ కుమార్, అర్జున్, సుధాకర్, చేకూరి శ్రీనివాసులు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న రంగన్న తదితరులు

రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వం

కొందుర్గు: రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని మండల కమిటీ అధ్యక్షుడు కృష్ణా రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ఇటీవల ప్రకటించిన ఆరు గ్యారంటీల పథకాలను మండలంలోని ముట్పూర్‌లో బుధవారం ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ గౌడ్, రవి, అంజయ్య, నర్సింలు, ద్విజేందర్, శ్రీను, రాజు, మల్లయ్య పాల్గొన్నారు.

చౌదరిగూడలో..

మండల కమిటీ అధ్యక్షుడు కావలి రాజు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటనర్సింహ రెడ్డి, వేణుగోపాల్, అజ్జు, అన్వర్, మసూద్, సలీం, దామోదర్ పాల్గొన్నారు.



కొందుర్గు: ముట్పూర్‌లో ఆరు గ్యారంటీ పథకాలపై అవగాహన కల్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

వాటర్ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన

షాద్‌నగర్: పాలమూరు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మండల పరిధిలోని బూరుగడ్డ తండాలో వాటర్ ప్లాంట్ నిర్మాణానికి ట్రస్టు చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులకు స్వచ్ఛమైన మంచినీరు అందించాలనే లక్ష్యంతో జై సేవాలాల్ మహారాజ్ సుజల పథకం కింద తండాల్లో మినరల్ వాటర్ ప్లాంట్‌ను స్వంత ఖర్చులతో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తండా వాసులు ప్లాంట్ నిర్మాణానికి దరఖాస్తులను అందజేయాలని, భూమి చూపిస్తే తామే ప్లాంట్‌ను నిర్మించి నిర్వహణ బాధ్యత చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్‌సింగ్, ఇస్నాతి శ్రీనివాస్, లష్కర్ నాయక్, శంకర్ నాయక్, రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.



ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న నాయకులు

క్రీడలతో ఆరోగ్యం

జెడ్పీటీసీ సభ్యుడు కాలె శ్రీకాంత్

మొయినాబాద్: క్రీడలతో శారీరక మానసిక ఆరోగ్యం పెంపొందుతుందని జెడ్పీటీసీ సభ్యుడు కాలె శ్రీకాంత్ అన్నారు. పెద్దమంగళారంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో మూడు రోజులపాటు నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడాపోటీలు బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యానికి దోహదపడతాయన్నారు. విద్యార్థి దశ నుంచి క్రీడల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కోట్ల నరోత్తంరెడ్డి, ప్రిన్సిపాల్ రజినీదీప, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ డప్పురాజు, తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేసిన శ్రీకాంత్

మహిళాభివృద్ధితోనే దేశ ప్రగతి

ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



షాద్‌నగర్ రూరల్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్‌రూరల్: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే దేశం ప్రగతి సాధిస్తుందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. బుధవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలో లింగారెడ్డిగూడ గ్రామంలో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భీష్మమాధవిరామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచంలో మహిళా శక్తి ఎంతో గొప్పదన్నారు. మహిళలు చీకటిలో వెలుగు దివ్వెలని, ఆడపిల్ల లేని ఇల్లు అంధకారంగా ఉంటుందన్నారు. మహిళలను అన్ని విధాలుగా ఆదుకునేందుకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. మహిళలు స్వయం కృషితో ఎదగాలనే ఆలోచనతో కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణాలను అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఖాజాఇద్రీస్‌అహ్మద్, జెడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, బీఆర్‌ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షుడు భీష్మరామకృష్ణ, ఉపసర్పంచ్ నరేందర్‌రెడ్డి, వార్డు సభ్యులు బుగ్గమ్మనర్సింలు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట..

కొత్తూరు: గ్రామాలు, పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో బుధవారం నూతనంగా ఏర్పాటు చేసిన 100కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాల్లో అంతరాయం లేకుండా ప్రభుత్వం విద్యుత్ సరఫరా చేస్తుందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, ఇతర కారణాలతో అంతరాయం ఏర్పడిన సాధ్యమైనంత త్వరలో సిబ్బంది సమస్యను పరిష్కరిస్తున్నట్లు ఆయన చెప్పారు. గత ప్రభుత్వాల పాలనలో సరైన ట్రాన్స్ ఫార్మర్లు లేక ప్రజలు, రైతులు ఎన్నో ఇబ్బందులు పడిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య, వైస్ చైర్మన్ రవీందర్, కౌన్సిలర్లు హేమ, జయమ్మ, శ్రీనివాస్, దేవేందర్‌యాదవ్, రాజేందర్‌గౌడ్, దేవేందర్‌ముదిరాజ్ పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధి

సర్దార్‌నగర్ సర్పంచ్ మునగపాటి స్వరూప

షాబాద్: గ్రామాలభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరిగా ఉండాలని సర్దార్‌నగర్ సర్పంచ్ మునగపాటి స్వరూప పేర్కొన్నారు. బుధవారం సర్దార్‌నగర్ గ్రామంలో రూ.16 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వరూప మాట్లాడుతూ ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తున్నామన్నారు. గ్రామంలోని అన్ని కాలనీలకు సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు ఏర్పాటు చేస్తామన్నారు. పల్లెప్రగతితో గ్రామాల రూపురేఖలు మారాయన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ శేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ వనిత, ఉపసర్పంచ్ ఇందిర, మాజీ సర్పంచ్ నర్సింహులు, వార్డు సభ్యులు సుమాంజలి, విజయలక్ష్మి, చంద్రశేఖర్, హరీశ్, రఘు, శశాంక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న స్వరూప

డిమాండ్ల సాధనకు సమ్మె

కొందుర్గు: ఆశ వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుద్దుల జంగయ్య డిమాండ్ చేశారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని చేపట్టిన సమ్మెకు బుధవారం సీపీఐ, సీపీఎం నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ ఆశాలకు పారితోషికం ఇవ్వడం కాకుండా కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాయికంటి గోపాల్, ఆశా కార్యకర్తలు యాదమ్మ, అంజలి, నర్సమ్మ, మాధవి, మంజ, రాణి పాల్గొన్నారు.

